www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 27 డిసెంబర్ 2023



అంగన్‌వాడీ, ఆశాల సమస్యలు పరిష్కరించాలి

నెల్లూరు : అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని, ఆశా వర్కర్లకు ప్రభుత్వం కనీస వేతనం అందజేయాలని, సెలవులు, గ్రూప్ ఇన్సూరెన్స్, సంక్షేమ పథకాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, వయో పరిమితి 62 ఏళ్ళకు పెంచాలని కోరుతూ ఆశా అర్బన్ కమిటీ సభ్యులు తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఆశా వర్కర్స్ యూని యన్ నాయకులు మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్, మినీ వర్కర్స్ డిశంబర్ 12 నుండి రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న నిరవధిక సమ్మెకు ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటి సూచన మేరకు తాము సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వారి డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఆశా వర్కర్స్ కి కనీస వేతనాలు చెల్లించాలని, పనిభారాన్ని తగ్గించాలని, ప్రభుత్వ సెలవులు, రిటైర్మెంట్, గ్రూప్ న్సూరెన్స్ సౌకర్యం, సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి, నగర అధ్యక్షురాలు భాగ్యరేఖ, మాదవి,సుమతి, మస్తానమ్మ, విజయ ఉన్నారు.

స్మార్ట్ మీటర్లతో
రూ.20 వేల కోట్లు దోపిడీ..!

❍కార్మికులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి
❍సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి . శ్రీనివాసరావు

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి

ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల పేరుతో అదానీకి దోచిపెట్టడానికి సిద్ధమవుతోందని, రూ.20 వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని దాంతో అండన్‌వాడీ సమస్యలు పరిష్కరించొచ్చునని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం నెల్లూరు నగరంలోని సిపిఎం కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్మార్ట్ మీటర్లు వల్ల ప్రజలు ఎలాంటి ప్రయోజనమూ లేదన్నారు. వినియో గదారులపై భారాలు మోపడానికి మీటర్లు తీసుకున్నారన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ స్మార్ట్ మీటర్లు పెట్టడాన్ని అనుమతించొద్దని, దానిని ప్రతిఘటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రూ.20 వేల కోట్లు విద్యుత్ కంపెనీలకు దోచిపెట్టడం మానిస్తే అంగన్‌వాడీలు, ఆశాలు, మున్సిపల్ వర్కర్లు, సర్వశిక్ష అభియాన్, ఇతర కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తే ఆ డబ్బు సరిపోతుందన్నారు. రాష్ట్రాన్ని కొల్లగొట్టి అదానీ లాంటి కార్పొరేట్ శక్తులకు కట్ట బెట్ట డానికి సిద్ధపడుతున్నారన్నారు. రాష్ట్రంలోని 1.32 కోట్ల మంది విద్యుత్ వినియో గదారులను ఇబ్బం దులు పెట్టి, తొలుత స్మార్ట్ మీటర్ ఆరువేలు, తరువాత ఎనిమిది వేలు, మళ్లీ రూ.14 వేలు ఇప్పుడు రూ.32 వేలు చేశారన్నారు. ఒక్క స్మార్ట్ మీటర్ రూ.32 వేలు ఎవరిని ఉద్ధరిం చడానికి అని ప్రశ్నించారు. ఇప్పటికే విద్యుత్ బిల్లులతో ప్రజలు సతమత మవుతు న్నారని, రకరకాల ఫీజుల పేరుతో వసూళ్ళు చేస్తున్నారన్నారు. స్మార్ట్ మీటర్లు పెట్టిన తరువాత దశల వారీగా విద్యుత్ బిల్లులో వినియోగదారుల నుంచి వసూళ్ళ చేస్తారన్నారు. మూడు, నాలుగు నెలల నుంచి భారీగా పెరిగాయన్నారు. ప్రతి నెలా రూ.200 నుంచి రూ.300 కోట్లు ఛార్జీల పేరుతో తీసు కుంటున్నారన్నారు. ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని కథలు చెబుతోందన్నారు. ఉన్న డబ్బులు ఎక్కడకు వెళుతున్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రయివేటు కంపెనీలతో ఒప్పందాలు చేసుకొని అదానీ కంపెనీలకు దోచిపెట్టడానికి జగన్ ప్రభుత్వం సిద్ధమైందన్నారు. షిర్డీ సాయి కంపెనీ అదానీకి పోటీ వచ్చిందని, ఇబ్బందులకు గురిచేస్తున్నా రన్నారు. ప్రయివేటు కంపెనీలకు ప్రజా ధనం దోచిపెట్టం తప్ప, రోజు కష్టపడి పనిచేసే ప్రభుత్వానికి ప్రజలకు సేవ చేసే ఉద్యోగుల భవిష్యత్తు పట్టించుకోవడం లేదన్నారు. వాలంటీర్లు సమ్మెలోకి వస్తున్నారని తెలిపారు. అందరూ జగన్‌మోహన్‌రెడ్డిపై ఆగ్రహంతో వీధుల్లోకి వస్తుంటే , ఇప్పటికి కళ్లు తెరవడం లేదన్నారు. మరో మూడు నెలలు మాత్రమే ఉందని గుర్తు చేశారు. బేషాజాలకు వెళ్లకుండా అంగన్‌వాడీలతో సహా అందరితో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఇప జూస్ దివాలా తీసిందని, ఇలాంటి కంపెనీకి ప్రభుత్వం డబ్బులు దోచిపెట్టిందన్నారు. కంపెనీకి డబ్బులు దోచిపెట్టి అక్కడ నుంచి అంచనాలు తీసుకొని రానున్న ఎన్నికల్లో ఖర్చు పెట్టడానికి సంసిద్ధ మవుతుందన్నారు. దీనిని తిప్పకొడుతా మన్నారు. లక్ష మంది అంగన్‌వాడీలను వీధుల్లో పడేశారని, కుటుం బాలు ఆందోళనలో ఉన్నాయని, వారి సమ స్యలు తక్షణమే పరిష్కరించాలన్నారు. విలేకర్ల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, కార్యదర్శివర్గ సభ్యులు ఎం. మోహన్‌రావు, కె.అజయ్‌కుమార్, మూలి వెంగయ్య పాల్గొన్నారు.

హామీల అమలు కోరుతూ
మున్సిపల్ కార్మికుల సమ్మె

నిరసన వ్యక్తం చేస్తున్న మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి -నెల్లూరు

మున్సిపల్ కార్మికులు సమస్యల పరిష్కారం కోరుతూ నిరవధిక సమ్మెబాట పట్టారు. 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మున్సిపల్ కార్మికులకు చేసిన హామీలను అమలు చేయాలంటూ నెల్లూరులో మున్సిపల్ కార్మికులు సమ్మె సైరన్ మోగించారు. ఈ సందర్భంగా మంగళవారం నగరంలోని గాంధీబొమ్మ సెంటర్ సమీపంలోని స్వతంత్ర పార్కు నుంచి ఆర్‌టిసి బస్టాండ్ వరకు ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న ఈ నిరసన ప్రదర్శనలో మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ పాల్గొని తన సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్న సందర్భంగా పాదయాత్రలో అసెంబ్లీలో కాంట్రాక్టర్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని లేనిపక్షంలో అధికారంలోకి వచ్చిన వెంటనే పర్మినెంట్ చేస్తామని హామీని ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి ఐదేళ్లు కావస్తున్నా పర్మినెంట్ ఊసే ఎత్తడం లేదన్నారు. జగన్ ఇచ్చిన వాగ్దానం మేరకు తక్షణమే కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వ మొండి వైఖరి కారణంగానే విధి లేని పరిస్థితుల్లో నిరవధిక సమ్మె చేపట్టాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు.ప్రజలు ఈ పరిస్థితిని అర్థం చేసుకొని మున్సిపల్ కార్మికుల పోరాటానికి మద్దతు అందించాలని విజ్ఞప్తి చేశారు. యూనియన్ గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, సిఐటియు నగర, రూరల్ కార్యదర్శులు జి నాగేశ్వరరావు,కిన్నెర కుమార్,నగర నాయకులు పి సూర్య నారాయణ,మూలం ప్రసాద్, ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్ బీ, నగర అధ్యక్ష కార్యదర్శులు సుబ్బమ్మ, కత్తి పద్మ, మున్సిపల్ వర్కర్ సీనియర్ నాయకులు ఎం అశోక్, సునీల్ కుమార్, దేశమూర్తి, సుజాతమ్మ, భాగ్యమ్మ, కొండమ్మ కామాక్షమ్మ, ఎం శ్రీనివాసులు, కష్టాబాలు, సురేంద్ర, ఆనంద్, షబ్బీర్,మరియన్న పాల్గొన్నారు.

ఎస్ఎస్ఎ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్రంలో పాదయాత్ర చేస్తున్న సమయంలో సమగ్ర శిక్ష ఉద్యోగులను పర్మినెంట్ చేస్తాని, వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తానని నాటి ప్రతిపక్ష నేతగా ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని సమగ్ర సర్వశిక్ష అభియాన్ (ఎస్ఎస్ఎ)లో పనిచేసే కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్ష విభాగం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె చేస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం కలెక్టరేట్ ఎదుట ఎస్ఎస్ఎ ఉద్యోగులు జోలిపట్టి భిక్షాటన చేస్తూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. మరి కొంత మంది ఉద్యోగులు అర్ధనగ్న ప్రదర్శనతో తమ నిరసన తెలిపారు. డప్పులు, పాటలతో నిరసన తెలిపారు. ఉద్యోగుల సమ్మెకు మద్దతుగా బిటిఎ, ఎపిటిఎఫ్ సంఘాల ప్రతినిధులు సంఘీభావం తెలిపారు. ఎస్ఎస్ఎ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

పొదలకూరు: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికే ష్యూరిటీ లేదని ...ఇక భవిష్యత్తు కు గ్యారెంటీ ఏమిటో అర్థం కావడం లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. పొదలకూరు మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందన్నారు. తొలుత ఆయన చాటగొట్లలో నిర్మించిన సిమెంట్ రోడ్లను ప్రారం భించారు. విద్యార్థులకు ట్యాబ్ లను పంపిణీ చేశారు. పెదరాజుపాలెం గ్రామంలో సిసి రోడ్లు, డ్రైన్ లకు ప్రారంభోత్సవాలు జరిపారు. మండల ప్రజా ప్రతినిధులు, జెడ్‌పిటిసి తెనాలి నిర్మలమ్మ మండల వైకాపా నాయకులు జి. గోపాల్ రెడ్డి కె. చిన్న బ్రహ్మయ్య, చంద్రశేఖర్ రెడ్డి, వాకాటి శ్రీనివాసులు రెడ్డి ఎం .శేఖర్, సోమా భాస్కర్ ,ఎన్ . పెంచలయ్య వాకా శ్రీనివాసులు ఉన్నారు.

పన్నులు సకాలంలో చెల్లించాలి : కమిషనర్

నెల్లూరు సిటీ : నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో గల భవన యజమానులు 2023-2024 సంవత్సరానికి సంబంధించి పన్నులు సకాలంలో చెల్లిస్తే అపరాధ రుసుము ఉండదని కమిషనర్ వికాస్ మర్మత్ తెలిపారు. మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఈనెలాఖరులోపు పన్నులు చెల్లిస్తే అపరాధ రుసు ఉండదన్నారు. నగర ప్రజలు ఈ విషయాన్ని గుర్తించాలని కోరారు.

నీటి సరఫరా నిలిపివేత

కలువాయి : మండలంలోని కలువాయి వద్ద సోమశిల దక్షిణ కాలవ కు నీరు విడుదలను కలువాయి సబ్ డివిజన్ అధికారులు నిలిపివేశారు. కాలువలో పారుతున్న లీకేజీ నీటికి వెదనపల్లి రైతులు మట్టి బస్తాలు వేసి అడ్డుకున్నారు. దీంతో లలితానగర్, గోవవరం గ్రామాల రైతులు కాలువ వద్ద ఆందోళన కు దిగారు. ఈ నేపథ్యంలో ఇరు గ్రామాల రైతులు వాగ్వి వాదానికి దిగారు. ఈ నేపథ్యంలో నిలిపివేశారు.

'ఆడుదాం ఆంధ్రా' ఆటలు ప్రారంభం

నెల్లూరు : గ్రామ స్థాయి నుంచి యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు, వారిలోని క్రీడా నైపుణ్యాన్ని గుర్తించేందుకు 'ఆడుదాం ఆంధ్రా ' కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో మంగళ వారం "ఆడుదాం ఆంధ్ర" ఆటలను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి, నగర మేయర్ పొట్లూరి స్రవంతి, ఇన్‌ఛార్జి కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ లతో కలసి మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. డిప్యూటీ మేయర్ పి. రూప్ కుమార్, మార్కెటింగ్ ఛైర్మన్ కోటేశ్వర రెడ్డి, విజయ డైరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగా రెడ్డి, అడుదాం ఆంధ్ర డిస్ట్రిక్ట్ అంబాసడర్స్ తులసి, మహేష్ బాబు, పి. సురేష్, చాట్ల అక్షయ మహదేవ్ ఉన్నారు.

వలేటివారిపాలెం : మండలంలోని చుండి, వలేటివారిపాలెం పోకూరు శాఖవరం నందలపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడుదాం.. ఆంధ్రా ఆటల పోటీలను ప్రారంభించారు. చుండి మోడల్ స్కూల్లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చుండి ఎంపిటిసి చౌడబోయిన యానాది హాజరై ప్రారంభించారు. సర్పంచ్ సతీష్ క్రికెట్ ఆడి ఆకట్టుకున్నారు. అమ్మపాలెం సర్పంచ్ ఓబులకుండు బౌలింగ్ చేశారు.

కలువాయి కలువాయి జడ్పీ హైస్కూల్ లో ఆడుదాం ఆంధ్ర ఆటలను మండల స్పెషల్ ఆఫీసర్ అరుణ, తహసీల్దార్ స్వర్ణ, ఎంపీడీఓ గోవర్ధన్ ప్రారంభించారు. సచి వాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కందుకూరులో..

లింసముద్రంలో..

పెద్దపవనిలో..

వలేటివారిపాలెంలో..

లింగసముద్రం : ఆడుదాం. ఆంధ్ర కార్యక్రమం మండల ంలోని అన్ని సచివాలయాల పరిధిలో ప్రారం భించారు. మంగళవారం లింగస ముద్రంలోని సచివాల యం -1,2 పరిధిలో జరిగిన కార్యక్రమాని ఎంపిపి పెన్నా కృష్ణయ్య ప్రారంభించారు. తహశీల్దార్ టి.ప్రసాద్,ఎంపిడిఓ యు.శేషుబాబు, వైసిపి మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి,జెసిఎస్ కన్వీనర్ వరికూటి క్రిష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు పాల్గొన్నారు.

పెదపవనిలోని రెండు సచివాల యాల పరిధిలో జరిగిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం జరిగింది. వైసిపి సీనియర్ నాయకులు డాక్టర్ చెన్ను ప్రసాద్ ప్రారం భించారు. క్రికెట్ కిట్టులను క్రీడాకారులకు అందజేశారు.క్రికెట్‌లో గెలిచిన సచివాలయం-1 టీమ్‌కు డాక్టర్ ప్రసాద్ రూ. 5వేలు అందజేశారు. రన్నర్స్‌కి 2, 500కి ఇచ్చారు. తహశీల్దార్ టి.ప్రసాద్, ఎపిఎం సింహాద్రిరావు, చినపవని సర్పంచ్ దామా సీతా రామయ్య. వైసిపి నాయ కులు మల్లెబోయిన వెంకటే శ్వర్లు, వట్టిగుంట వెంకటే శ్వర్లు, కన్నె రాజారావు, సయ్యద్ షరీఫ్,ఫీల్డ్ అసిస్టెంట్ నాగార్జున ఉన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు : ఆడుదాం ఆంధ్రా ఆటలను కందుకూరు టిఆర్‌ఆర్ కాలేజీ గ్రౌండ్ లో కందుకూరు ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి మాట్లాడారు. సబ్ కలెక్టర్ విద్యధరి, ఎంపీడీవో పి విజయశేఖర్, ఎంఈఓ సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ యస్ మనోహర్, జడ్పిటిసి టి అనసూర్య, ఎంపీపీ ఇంటూరి సుశీల ,సర్పంచులు వైసిపి నేతలు పాల్గొన్నారు.

ఉలవపాడు : మండలం లోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించారు. మంగళవారం ఉలవపాడు లోజరిగిన ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా ఎంపీడీవో ఎల్ చెంచమ్మ తాసిల్దార్ ఆర్ బ్రహ్మయ్య మండల విద్యాశాఖ అధికారి ఎం వి ప్రసాద్ రావు రమణయ్య లు పాల్గొని ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచి నాగలక్ష్మి, వైస్ ఎంపీపీసయ్యద్ ఫ జిల్,మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాషా వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు నన్నం పోతురాజు పాల్గొని మాట్లాడారు.

నెల్లూరులో...

కొనసాగుతున్న అంగన్‌వాడీల నిరసన

నెల్లూరులో నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు

నెల్లూరు : అంగన్‌వాడీల సమ్మె 15వ రోజుకు చేరింది. దర్గామిట్ట ప్రాంతంలో ఐసిడిఎస్ పిడి కార్యాలయం వద్ద మంగళవారం ఖాళీ పల్లెలపై గంటితో చరుస్తూ వినూత్న రీతిలో నిరసన చేశారు.సమ్మెనుద్దేశించి సిఐటియు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు, ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి షేక్ రెహానా బేగం మాట్లాడారు. 15 రోజుల నుంచి సమ్మె చేస్తున్న అంగన్‌వాడీల ఆందోళనపై ప్రభుత్వానికి కనికరం లేకపోవడం బాధాకరమన్నారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి నేరుగా జోక్యం చేసుకొని అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్ అంగన్వాడీ యూనియన్ నాయకు లు ఏ కామాక్షమ్మ, బి రజిని, సంపూర్ణమ్మ, కుమారమ్మ, మల్లెమ్మ, కల్పన రమాదేవి ఉష నాగభూషణమ్మ, రత్నమ్మ శాంతి హారతి ఉన్నారు.

బిటిఎ మద్దతు

అంగన్‌వాడీ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేలును వర్తింపజేసి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి వెంటనే సమ్మె విరమింప చేయాలని బిటిఎ డిమాండ్ చేసింది. మంగళవారం నగరంలోని ఐసిడిఎస్ పిడి కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేస్తున్న నిరవధిక దీక్షా శిబిరాన్ని బిటిఎ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పలువురు నాయకులు సందర్శించి తమ సంఘీభావం తెలిపారు. బిటిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్ మాట్లాడారు. రాష్ట్ర కార్యదర్శి రఘు ,తిరుపతయ్య ,జిల్లా అధ్యక్షులు మని సుబ్బు ,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు , గౌరవ అధ్యక్షులు చిన్నయ్య ,వెంకట సిద్ధార్థ ఉన్నాడు.

కందుకూరు : అంగన్‌శాడీల దీక్ష శిబిరాన్ని బి టి ఏ ఉపాధ్యాయ సంఘం,ఎస్‌డబ్ల్యుయఫ్ నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. బి టి ఏరాష్ట్ర నాయకులు కే మోహన్ రావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఉద్యోగస్తులపై కక్షగడుతుందని విమర్శించారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని ఖాళీ ప్లేట్లు తో శిబిరం వద్ద నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు నిరసన ర్యాలీ జరిపారు అంగన్వాడీ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే రహమత్ ఉంది సార్ రాజేశ్వరి ప్రభావతి శంషాబాద్ అనురాధ రాధ సిఐటియు ఎస్ఏ గౌస్ అంగన్వాడీ ఆయాలు టీచర్లు, ఎస్‌డబ్ల్యుయఫ్ నాయకులు రమణయ్య, వేమూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉలవపాడులో..

కందుకూరులో..

అండగా నిలుస్తాం.. యుటిఎఫ్

గత 15 రోజులుగా సిఐటియు ఆధ్వర్యంలో కందుకూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు , ఆయాలు చేస్తున్న సమ్మె కు మద్దతు గా మంగళవారం కందుకూరు, వలేటి వారిపాలెం యూటీఎఫ్ బాధ్యులు వారి శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతు తెలిపారు. రెండు మండల శాఖలు సేకరించిన ఉద్యమ సంఘీభావ విరాళం 21,000/- లను సెక్టార్ బాధ్యులకు అందించారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్ వెంకటేశ్వర్లు,మాజీ కార్యదర్శి మురళి,సీనియర్ నాయకులు ఎం.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉలవపాడు : గత 15 రోజులుగా అంగన్‌వాడీలు చేస్తున్న న్యాయమైన పోరాటానికి తాము వెన్నుదన్నుగా అండగా నిలుస్తామని యుటిఎఫ్ ఉలవపాడు, గుడ్లూరు,లింగసముద్రం మండల కమిటీల నాయకులు మంగళవారం ప్రకటించారు. గత 15 రోజులుగా ఐసిడిఎస్ ఉలవపాడు ప్రాజెక్ట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అంగన్‌వాడీల సమ్మె శిబిరాన్ని సందర్శించి సమ్మెకు సంఘీభావంగా ఆయా మండలాల యుటిఎఫ్ నాయకులు ఎస్ కే సలీం బాషా, మక్కెన రమేష్ బాబు, టి సుధాకర్, ఎం తిరుపతి స్వామి, ప్రముఖ విద్యావేత్త మెహర్ ఆలీ తదితరులు మద్దతు ప్రకటించి మాట్లాడారు. అంగన్‌వాడీల ఉద్యమానికి సంఘీభావంగా ఉపాధ్యాయుల నుండి విరాళాల సేకరించి 20 వేలు సంఘీభావ నిధిని అన్ని మండలాల సెక్టార్ లీడర్లకు అందజేశారు. ఆయా మండల యూటీఎఫ్ బాధ్యులు ఏ. గోపాల్ రెడ్డి, ఎం.తిరుపతి స్వామి, ఎం.రమేష్ బాబు, పి.మనోహరం, టి. సుధాకర్, ఎస్. సూర్యనారాయణ, ఎన్వీఎల్ నరసింహారావు లు పాల్గొన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి. వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు జివిబి కుమార్ వారికి కృతజ్ఞతలు తెలిపారు సిహెచ్ ఇందిరావతి, వాకాలతారెడ్డి, ఎస్ కే పద్మజ, కామాక్షమ్మ, జి ఆదిలక్ష్మి, పర్రే తిరుపతమ్మ పంతగాని రమణ, నాగలక్ష్మి, డి రమాదేవి, సిహెచ్ రమాదేవి, కత్తి బుజ్జమ్మ, సిహెచ్ పద్మజ, కే శైలజ, శోభారాణి, ఎం పద్మ తోపాటు ఎస్.కే సలీం భాషా, వాకా దయానంద రెడ్డి,యం. మురళికష్ణ ఎం శ్రీనివాస్, ఎల్ వి వి వేణు మాధవరావు, రఫీ, పాల్గొన్నారు

రాష్ట్రంలో అరాచక పాలన : పొంగూరు

నెల్లూరు సిటీ : రాష్ట్రంలో వైసిపి అరాచకపాలన సాగిస్తుండటంతో పరిశ్రమలు రావ డంలేదని.. దీంతో యువత భవిష్యత్ అంధకారంలో నెలకొందని మాజీ మంత్రి పొంగూరు నారాయణ విమర్శించారు. నెల్లూరు నగరం 6వ డివిజన్ స్టోన్ హౌస్‌పేటలో మంగళవారం బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. తొలుత ఆయనకు డివిజన్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజల ఘన స్వాగతం పలికారు. డివిజన్‌లోని చిరు వ్యాపా రులను ఆయన ఆప్యాయంగా పలకరించారు. నెల్లూరు నగరంలో అభివద్ధి టిడిపి హయాంలోనే జరిగిందన్నారు. నగర అధ్యక్షుడు మామి డాల మధు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కువ్వారాపు బాలాజీ, 6వ డివిజన్ అధ్యక్షుడు కొండ ప్రవీణ్ శంకర్, డివిజన్ ఇన్‌ఛార్జి అన్నపూర్ణ,సెక్రటరీ సాయి పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం

నెల్లూరు అర్బన్ : నగరంలోని 43, 44 డివిజన్ల పరిధిలోని పెద్ద బజార్, తదితర ప్రాంతాల్లో టిడిపి డివిజన్ ఇన్‌ఛార్జులు, జనసేన డివిజన్ ఇన్‌ఛార్జులతో కలిసి జనం కోసం జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేశారు. తెలుగుదేశం 42,43 క్లస్టర్ ఇంచార్జ్ జాఫర్ షరీఫ్, జిల్లా కార్యదర్శి షేక్ అలియా నగర ప్రధాన కార్యదర్శులు షేక్ కాంతర్ , కరీం , నగర డివిజన్ ఇంచార్జులు పవన్ యాదవ్ , అజయ్ శనివారపు , శ్రీకాంత్ , రఫీ , ఉదయ్ , బాలాజీ ఉన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

నెల్లూరు అర్బన్ : రూరల్ నియోజకవర్గంలోని 21వ్ డివిజన్లో మంగళవారం కార్పొరేటర్ మొయిల్లా గౌరీ, జెసిఎస్ మండల కన్వీనర్ మొయిల్లా సురేష్ రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సిసి రోడ్లు, సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులకు లినెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డిలి శంకుస్థాపన చేశారు. స్థానిక ప్రజలు ఉద్దేశించి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. ఇప్పటివరకు గడచిన ఎనిమిది నెలల కాలంలో 21వ డివిజన్ అభివద్ధి పనులకు రూ.1.80 కోట్లు మంజూరు మంజూరు చేసినట్లు తెలిపారు. నగర మేయర్ పొట్లూరు స్రవంతి, విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి డివిజన్ నాయకులు ఉన్నారు.

టిడిపిలో చేరిన 'చల్లా'

ప్రజాశక్తి-కందుకూరు : ప్రజారాజ్యం పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు చల్లా మురళి కృష్ణ మంగళవారం టిడిపిలో చేరారు.కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం సమక్షంలో మురళి కృష్ణ తెలుగుదేశం పార్టీలో చేరారు.. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు వేణు, గుమ్మా శివ ఉన్నారు.

ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్యసేవలు

ప్రజాశక్తి -ఉలవపాడు : గుండెపోటు సంభవించినప్పుడు అత్యవసరంగా ఉపయోగించే ఇంజక్షన్లు ఉలవపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ ఎం ఐశ్వర్య పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వైద్యశాలలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు . రక్తనాళాల్లో రక్తం గడ్డ కట్టిగుండెపోటు వచ్చినప్పుడు 60 వేల రూపాయలు విలువ చేసే ఇంజెక్షన్ మన వైద్యశాలలో లభిస్తుందన్నారు. స్త్రీలకు సంబంధించి గర్భకోశ వ్యాధి నిపుణులు డాక్టర్ సుస్మిత, మత్తు డాక్టరు హరీష్, జనరల్ సర్జన్ అందుబాటు ఉండి రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఆమె వెంట డాక్టర్ సుస్మిత, డాక్టర్ హరీష్ పాల్గొన్నారు.

సిపిఐ జెండా ఆవిష్కరణ

వలేటివారిపాలెం : భారత కమ్యూనిస్టు పార్టీ పేద బడుగు బలహీనవర్గాల పక్షాన నిలబడి పోరాటాలు సాగించి విజయాలు సాధించిన ఏకైక పార్టీ సిపిఐ అని ఆ పార్టీ జాతీయ నాయకులు రావుల వెంకయ్య అన్నారు. మంగళవారం సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వలేటివారిపాలెంలో సిపిఐ జెండాను ఆవి ష్కరించారు. ముఖ్య అతిథిగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు రావుల వెంకయ్య పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను పక్కనపెట్టి ప్రజలపై అనేక భారాలు మోపుతుందని విమర్శించారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై.ఆనందమోహన్, ఏఐవైఎఫ్ ఉపాధ్యక్షులు కల్వకూరి హరిబాబు, సిపిఐ మండల కార్యదర్శి మర్రి అంజయ్య, నాయకులు సి.హెచ్. రవి, శ్రీకాంత్ ఉన్నారు.

కందుకూరు : సిపిఐ ప్రజల పక్షాన నిరంతరం అలుపెరుగని పోరాటాలు చేస్తుందని ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఏఐకేఎస్ జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య అన్నారు. సిపిఐ 99 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కందుకూరు పట్టణంలోని అన్ని శాఖలలో పార్టీ జెండాలు ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రావుల వెంకయ్య మాట్లాడారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఎర్రంశెట్టి ఆనందమోహన్, సిపిఐ నాయకులు బొల్లోజుల బాల బ్రహ్మాచారి, కోటేశ్వరరావు, లక్ష్మీనారాయణ, రవి, రాము, ఉప్పుటూరి మాధవ రావు, బొల్లోజుల మణికంఠ, డి.ఆదినారాయణ, యనమల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీలకు మద్దతుగా
29న భారీ ప్రదర్శన
కార్మిక, ప్రజా సంఘాల ఐక్యవేదిక

మాట్లాడుతున్న నాయకులు

నెల్లూరు : అంగన్‌వాడీ కార్యకర్తలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గత 15 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం తన మొండిపట్టును వీడకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని కార్మిక ప్రజా సంఘాల ఐక్యవేదిక పేర్కొంది. ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ అంగన్‌వాడీలకు మద్దతుగా ఈనెల 29న నగరంలో భారీ ప్రదర్శన చేపట్టాలని ఐక్యవేదిక నిర్ణయించింది. మంగళవారం కార్మిక ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో అంగన్‌వాడీల నిరవదిక సమ్మెకు మద్దతుగా రౌండుటేబుల్ సమావేశం సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. కార్మిక, ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు వైసిపి ప్రభుత్వం ప్రతిపక్ష హోదాలో చేసిన హామీలను తక్షణం అమలు చేయాలన్నారు. ఓట్లకోసం హామీలు చేసి ప్రభుత్వ అధికారాన్ని చేజిక్కించుకున్న అనంతరం హామీలను విస్మరించడం సరికాదన్నారు. అంగన్‌వాడీలకు కనీస వేతనంగా రూ. 26 వేలు , గ్రాడ్యూటి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమస్యలపై ప్రభుత్వం స్పందించి పరిష్కరం చూపని పక్షంలో కార్మిక ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అంగన్వాడీలకు మద్దతుగా ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని కార్మిక ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. అంగన్వాడీల సమ్మెకు మద్దతుగా ఈ నెల 29న ఉదయం 10 గంటలకు విఆర్‌సి క్రీడా మైదానం నుంచి కలెక్టరేట్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించి అనంతరం ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.వి.వి. ప్రసాద్, కె.అజయ్‌కుమార్, ఐఎఫ్‌టియు నాయకులు రాంబాబు, ఏఐటియుసి నాయకులు శివశంకర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జొన్నలగడ్డ వెంకమరాజు, ఎం.పుల్లయ్య, రైతు సంఘం నాయకులు పి.శ్రీరాములు, మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.పెంచలనరస్సయ్య, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.రాజు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెహనాబేగం, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి గోపాల్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.అన్నపూర్ణమ్మ ఉన్నారు.

టిడిపిని ఆదరించాలి : ఇంటూరి



కందుకూరులో..

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని 20వ వార్డు దర్గామిట్ట, టెక్కలిపాలెంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం నిర్వహించారు. తొలుత వెంకటనారాయణ బజార్ లోని జహంగీర్ మాలాంగ్ దర్గాలో ముస్లిం మత పెద్దలచే ఇంటూరి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.. అనంతరం ఇంటింటికి తిరుగుతూ పార్టీ మినీ మేనిఫెస్టోను నాగేశ్వరరావు ఇవరించారు. రాబోయే ఎన్నికల్లో కందుకూరులో తనను ఆశీర్వదించాలని ఆయన కోరారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు నాయకులు నజీర్, షాకీర్, జిలాని, బాజీ, మునీర్ జిబిరుల్ల, కరిముల్లా, నవీద్, రబ్బాని , అమీరుల్లా వలేటి వెంకటేశ్వర్లు పార్టీ నాయకులు, చిలకపాటి మధు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, మోదడుగు వెంకటేశ్వర్లు, షేక్ మున్నా, చుండూరి శీను, ముచ్చు వేణు, షేక్ సలాం ఉన్నారు.

ప్రజాశక్తి -లింగసముద్రం : టిడిపి, జనసేన కూటమి రాబోయే ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తుందని టిడిపి నేతలు పేర్కొన్నారు. బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం లింగసముద్రంలో మంగళవారం రాత్రి జరిగింది. టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ప్రకాశం జిల్లా టిడిపి అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి వివరాం హాజరయ్యారు. పార్టీ నేతలు ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాల గురించి వివరించారు. డాక్టర్ బాలాజీ మాట్లాగుతూ వైసిపి కథ కంచికి చేరిందన్న విషయం స్పష్టంగా అర్థమవుతుందన్నారు.ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో శాంతి భద్రతలను కాపాడటంలో ఎంఎల్ఎ పూర్తిగా విఫలం చెందారన్నారు.టిడిపి నాయకులు, మాజీ డైయిరీ చైర్మన్ చల్లా శ్రీనువాసులు, మండల టిడిపి అధ్యక్షులు వేముల గోపాలరావు,జనసేన మండల అధ్యక్షులు అంగులూరి నరసిం హరావు, గ్రామపార్టీ అధ్యక్షులు గాలంకి ప్రసాద్, టిడిపి నాయకులు అడపా రంగయ్య, కిలారి రమణయ్య ఉన్నారు.



లింగసముద్రంలో...

వలంటీర్ల సమ్మెనోటీసు అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని శకునాలపల్లి సచివాలయ పరిధిలోని వలంటీర్లు బుధవారం సమ్మె చేపడుతున్నట్లు పంచాయతీ కార్యదర్శి కరిముల్లాకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న వలంటీర్ల సమ్మెకు బుధవారం నుంచి సచివాలయ పరిధిలో చేపడుతున్నామన్నారు. ఈ సమ్మెకు సంబంధిత అధికారులు సహకరించాలని కోరారు. వలంటీర్లు అధికసంఖ్యలో పాల్గొని మద్దతుగా నిలవాలని కోరుతున్నామన్నారు.

కేంద్ర పథకాలపై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్థమయ్యే విధంగా ప్రజలకు వివరించాలని జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ అధికారులకు సూచించారు. మంగళవారం ఇందుకూరుపేట మండలం పున్నూరు గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన వికసిత్ భారత సంకల్పయాత్ర కార్యక్రమాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాలకృష్ణ, తహశీల్దార్ సుబ్బయ్య, ఎంపిడిఒ నాగేంద్ర, అధికారులు పాల్గొన్నారు.

బాధితులకు అళహరి పరామర్శ

ప్రజాశక్తి-కావలి : కావలి ముసునూరులో ఐదురోజుల క్రితం చల్లంచర్ల విజయ్ రెడ్డి చేసిన కత్తిదాడిలో సూరిసెట్టి సురేష్ చనిపోగా, మిగిలిన నలుగురిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో నెల్లూరు నారాయణ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వారిని మంగళవారం హాస్పిటల్‌లో కలిసి, వారి ఆరోగ్య పరిస్థితిని జనసేన నాయకులతో కలిసి ఆ పార్టీ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ కావలిలో రౌడీయిజం, గూండాయిజం, దౌర్జన్యం, దోపిడీ, హత్యలు, మానభంగాలు, గంజాయి, కబ్జాలు అడ్డూ అదుపూ లేకుండా పోయాయన్నారు. కావలి ఎంఎల్‌ఎ ప్రతాప్‌కుమార్ రెడ్డి ఈ మధ్య రౌడీయిజాన్ని ఉక్కు పాదాలతో అణచివేస్తానని ప్రగల్భాలు పలికి కేవలం నెలరోజులు కూడా కాకముందే ముసునూరులో కోడి కత్తితో దాడి చేసిన ఘటనలో వైసిపికి చెందిన వ్యక్తి కావడం గమనార్హమన్నారు. ఆయనతోపాటు కావలి టౌన్ అధ్యక్షుడు పొబ్బా సాయి, కావలి రూరల్ అధ్యక్షుడు గుడిపల్లి వెంకయ్య, బోగోలు ఇన్‌ఛార్జ్ తిరుమలశెట్టి సుధీర్, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆలా శ్రీనాథ్, బెల్లంకొండ మస్తాన్, కృష్ణయ్య, శరత్, మంగళగిరి శ్రీను, ప్రవీణ్, నవీన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందుకూరుపేట విద్యార్థికి గోల్డ్ మెడల్

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని ఎంకెపి పాఠశాలకు చెందిన విద్యార్థి బి.ఉమేష్ అండర్-17 విభాగంలో చిత్తూరు జిల్లాలో జరిగిన స్కూల్ మార్షల్ ఆర్ట్స్ రాష్ట్రస్థాయి పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం ఇందుకూరుపేటలోని ఎంకెపి పాఠశాలలో పాఠశాల సిబ్బంది అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ జిల్లా జాయింట్ సెక్రెటరీ శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారుల ఉత్తమ ప్రదర్శన కనపరిచారని, వారిలో ఇందుకూరుపేటకు చెందిన విద్యార్థులు వై.ప్రణీత, పి హాసినిలు అండర్-17 విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారన్నారు. అండర్-14 విభాగంలో అంజని కుమార్ బ్రాంజ్ మెడల్ సాధించారని తెలిపారు.

టిడిపి హయాంలో మత్స్యకారులు అభివృద్ధి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మత్స్యకార ప్రాంతాల అభివృద్ధి టిడిపి హయాంలోనే జరిగిందని కోవూరు నియోజకవర్గ టిడిపి పోలంరెడ్డి దినేష్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కృష్ణాపురం గ్రామంలో ప్రతి ఇంటికి ప్రజల కోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి తిరుగుతూ తాము ప్రభుత్వంలోకి రాగానే అమలయ్యే సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఎంఎల్‌ఎగా ఉన్న తరుణంలో మత్స్యకారుల అభివృద్ధికి ఎంతో పాటుపడ్డారన్నారు. ఇప్పటికీ ఏ మత్స్యకార గ్రామానికి వెళ్లినా కూడా తమ తండ్రి శ్రీనివాసులు రెడ్డి చేసిన అభివృద్ధే తప్ప కొత్తగా ఏ నాయకులు చేసిందేమీ లేదన్నారు. తమ తండ్రి బాటలోనే అన్ని విధాలా మత్స్యకారులకు అండగా ఉండి మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీలో వినిపిస్తానన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర చౌదరి, బిసిసెల్ నాయకులు గంపల అనిల్, లెనిన్, బొద్దుకూరు సుధాకర్, ఈదురు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

వంగవీటి రంగా వర్ధంతి

ప్రజాశక్తి-కావలి : కావలిలో మంగళవారం స్థానిక బైపాస్ రోడ్డు వద్దఉన్న కార్పొరేషన్ రీడింగ్ రూమ్ ఆవరణలో వంగవీటి మోహనరంగా 35వ వర్ధంతి పురస్కరించుకొని కాపు నాయకుడు దేవరకొండ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవరకొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా పేద, బడుగు, బల హీన వర్గాలకు అండగా నిలిచిన వ్యక్తి, వంగవీటి మోహన రంగా అని కొనియాడారు. త్వరలోనే కావలిలో వంగవీటి మోహన్‌రంగా విగ్రహాన్ని స్థాపిస్తామని దేవరకొండ శీను తెలిపారు. కార్యక్రమంలో కాపు నాయకులు డాక్టర్ ప్రభాకర్ నాయుడు తాను రంగా విగ్రహం కోసం రూ.1లక్ష విరాళం ఇస్తున్నాన్నారు. తోట శరత్‌కుమార్ తాను రూ.50వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జలదంకి ముసునూరులో ఈదాలో గాయపడి, చికిత్సపొందుతున్న కాపులకు ఆర్థికసాయం అందజేయాలన్నారు. వేముల చెన్నకేశవులు నాయుడు తాను రూ.25వేలు అందుకోసం విరాళం చెల్లిస్తానన్నారు. కార్యక్రమంలో కాపు నాయకులు చింతల వెంకటయ్య, తోట వెంకట శేషయ్య, తోట వెంకటకృష్ణ, బండికోటి చలపతిరావు, ఉసా వెంకట్రావు, గాదిరెడ్డి హరినాథ్, మండలి కృష్ణారావు, నమ్మిన వెంకట సుబ్బయ్య, మలిశెట్టి వెంకటేశ్వర్లు, స్వర్ణంధ్ర మహేష్ నాయుడు, సాదు శ్రీధర్, వంగవీటి అభిమాని పుత్తూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు. త్వరలో వంగవీటి మోహనరంగా కాంస్య విగ్రహాన్ని నెలకొల్పుకోవాలని తీర్మానం చేసుకున్నారు.

హక్కుల కోసం కృషి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఎపి బహుజన ఎలక్ట్రికల్ సిటీ ఎంప్లాయిస్ యూనియన్ అభివృద్ధి కోసం తమవంతు కృషి చేస్తానని, వ్యక్తిగత ప్రయోజనాలు కాకుండా బోధించు ఉద్యోగులు యూనియన్ బలోపేతం కోసం ఐక్యంగా ప్రయోజనాల కోసం యూనియన్‌లో చేరాలని జిల్లా లీగల్ అడ్వైజర్ నంద ఓబులేసు పేర్కొన్నారు. ఎపి బహుజన ఎలక్ట్రికల్ సిటీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యవర్గ సమావేశాన్ని మంగళవారం స్థానిక బాగ్యా సెంటర్ యూనియన్ కార్యాలయంలో నిర్వహించారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతిఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలన్నారు. యూనియన్ బలంగా ఉంటే, మన హక్కులు సులభతరంగా ఉంటాయని ఎంప్లాయిస్‌కి చూపించారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ మస్తాన్, సెక్రటరీ కె.దిల్లిరాజ్, డివిజనల్ అధ్యక్షులు కొండలరావు, సెక్రటరీ బాలరాజు, ఎస్‌సిపేట ఎల నిరంజన్, ఎంప్లాయిస్ నాయకులు పాల్గొన్నారు.

బొమ్మిరెడ్డి శ్రేయ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మాజీ శాసనసభ్యులు డాక్టర్ బొమ్మిరెడ్డి సుందరరెడ్డి మునిమనవరాలు, బొమ్మిరెడ్డి తారకనాథ్ రెడ్డి కుమార్తె చిన్నారి బొమ్మిరెడ్డి శ్రేయ తన 4వ జన్మదిన వేడుకలను పట్టణంలోని గురుకుల పాఠశాలలో విద్యార్థుల మధ్య సంతోషంగా జరుపుకున్నారు. చిన్నారి శ్రేయ తోపాటు వారి నానమ్మ డాక్టర్ షకీలా, బి.తారకనాథ్ రెడ్డి సతీమణి గీతిక, డాక్టర్ షకీలా కుమార్తె ప్రజల హిమజ ఈ కార్యక్రమంలో కేక్ కట్‌చేసి గురుకుల పాఠశాలలో విద్యార్థులకు కేక్ స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కోరిక మేరకు పాఠశాలకు అవసరమైన భారీ మైక్ సెట్, సౌండ్ బాక్స్‌లను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు చిన్నారి శ్రేయ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ హర్షధ్వానాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు సాదిక్, వాగాల శ్రీహరి, మల్లికార్జున, గద్దర్ బాబు, ఉపాధ్యాయులు హరికృష్ణ, ప్రిన్సిపాల్ కామేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మీటర్లు రైతులకు ఉరి లాంటివి..: పోలంరెడ్డి

ప్రజాశక్తి-కోవూరు : వైసిపి ప్రభుత్వంలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు మీటరు బిగించడం ఉరితాడు లాంటి చర్యలు అని మాజీ ఎంఎల్‌ఎ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. కోవూరులోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద టిడిపి ఆధ్వర్యంలో మీటర్లకు నిరసనగా ట్రాన్స్‌కో అధికారులకు వ్యవసాయ మీటరు వినతి పత్రం సమర్పించారు. వ్యవసాయ విద్యుత్‌కు మీటర్లు బిగించే పద్ధతి పోలంరెడ్డి అంగీకరిం చబోము తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తిరుమూరు అశోక్ రెడ్డి, లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, ఇంత మల్లారెడ్డి, యద్దలపూడి నాగరాజు, నాటక రాని వెంకట్, ఎకశిరి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

కావలిలో గ్యాంగ్ వార్

ప్రజాశక్తి-కావలి : కావలిలో రెండు గ్రూపుల మధ్య పాత కక్షలతో సోమవారం రాత్రి అధికార పార్టీ యువ నాయకుడి గ్రూప్ స్థానిక జెడ్‌.పి మైదానం వద్ద దళిత యువకులపై దాడి చేయగా, ఇద్దరు దళిత యువకులు తీవ్రంగా గాయపడి వైద్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారిలో సాయి చరణ్, సంతోష్‌లు ఉన్నారు. వారి కథనం ప్రకారం.. వైసిపి యువనేత ఈతముక్కల సంధానికలరెడ్డి ఏ చందు గ్రూప్‌నకు చెందిన వ్యక్తులు ఏ చైతూ 40మంది గుండాలతో వచ్చి, తమపై దాడి చేసి, గాయపరిచారని తెలిపారు. దాడికి గల కారణాలు తెలియ రాలేదు. ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

- యుటిఎఫ్, సిపిఎం, ఆశా కార్యకర్తల మద్దతు - ప్లేట్లు వాయిస్తూ, చెవిలో పువ్వులు పెట్టుకొని వినూత్నంగా నిరసనలు

అనంతసాగరంలో చెవిలోపువ్వులు పెట్టి, ప్లేట్లను మోగిస్తూ..

కావలిలో ఆశాల మద్దతు..

వరికుంటపాడులో ప్లేట్లను మోగిస్తూ..

ప్రజాశక్తి-అనంతసాగరం : మండల కేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వద్ద అంగన్‌వాడీలు 15వ రోజు నిర్వహించిన సమ్మెలో చెవిలో పువ్వులు పెట్టుకుని, పళ్లాలు వాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వేతనాలు పెంచే విధంగా, తమ సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకోవడం లేదని, ఇప్పటికైనా అంగన్‌వాడీలతో చర్చలు జరిపి తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు అంగన్‌వాడీలకు తెలంగాణ కంటే వేతనాలు పెంచి గ్రాట్యుటీని కూడా అమలు చేస్తామన్నారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. తమకు కనీస వేతనం తమ డిమాండ్లను అంగీకరించే వరకు సమ్మె కొనసాగిస్తామని అంటుంటే పళ్లాలు వాయిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి మాట తప్పారని కాబట్టి చెవిలో పువ్వు పెట్టుకుని నిరసన తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో సిఐటియు అనంత సాగరం మండల కార్యదర్శి అన్వర్‌బాషా, ఐసిడిఎస్ అనంతసాగరం ప్రాజెక్టు అంగన్‌వాడీ యూనియన్ నాయకులు లక్ష్మి, నూర్జహాన్, వసుంధర, సుబ్బమ్మ, భాగ్యమ్మ, వెంకటసుబ్బమ్మ, అంగన్‌వాడీలున్నారు.

ప్రజాశక్తి-కావలి రూరల్ : రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం జరుగుతున్న సమ్మె బుధవారం 15వ రోజుకు చేరింది. కావలి ఆర్‌డిఒ కార్యాలయం ఎదురుగా చేపట్టిన రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని ఆ సంఘం గౌరవ అధ్యక్షులు పి.పెంచలయ్య ప్రారంభించారు. అంగన్‌వాడీ టీచర్లు హెల్పర్లు ప్లేట్లను పట్టుకొని గరిటెలతో మోగిస్తూ నిరసన తెలిపారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.పెంచల నరసయ్య, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి పాల్గొని మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్, టి.మాల్యాద్రి, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ఉదయ్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు రమాదేవి, సుభాషిని, కళావతి, బిందు, అంగన్‌వాడీలు హెల్పర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : అంగన్‌వాడీ ఉద్యోగుల న్యాయమైన కోరికలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మండలంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ప్లేట్లు గరిటెలతో శబ్దాన్ని మోగించి తమ నిరసనను వినూత్నంగా తెలియబరిచారు. ఈ సందర్భంగా సిఐటియు అంగన్‌వాడీ యూనియన్ అధ్యక్షురాలు షేక్ రజియా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 15 రోజుల నుంచి సమ్మె చేస్తున్న ముఖ్యమంత్రి పట్టించుకోకుండా ఉన్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని, న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీనే అడుగుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు, ఆయాలు పాల్గొన్నారు.

ఉదయగిరిలో సిపిఎం, యుటిఎఫ్ మద్దతు

ప్రజాశక్తి-ఉదయగిరి : 15వ రోజు మంగళవారం అంగన్‌వాడీల నిరవధిక సమ్మెకు అంగన్‌వాడీలకు యుటిఎఫ్, సిపిఎం మద్దతు తెలిపారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సమ్మెకు వారు మద్దతు తెలిపి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అంగన్‌వాడీలను భయభ్రాంతులకు గురి చేయడం జగన్ ప్రభుత్వానికి సిరికాదని సిఐటియుగా డిమాండ్ చేస్తున్నామన్నారు. మాట తప్పని మడమ తిప్పని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్రలో అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు మరిచారని జరిగే పార్లమెంటు సమావేశంలో అంగన్‌వాడీల సమస్యలు చర్చించి సమస్యను పరిష్కరించి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వారి సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ఈ సమ్మె కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు చంద్రశేఖర్, సుబ్బారెడ్డి, ఫణి, నాయబ్, అక్బర్, రామకృష్ణ, సిపిఎం మండల కార్యదర్శి ఫ్లెన్స్, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ప్రమీల, నాయకురాలు రమాదేవి, కల్యాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందుకూరుపేటలో ప్లేట్లను మోగిస్తూ..

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్ల యూనియన్ ఆధ్వర్యంలో గత 14 రోజుల నుంచి సమ్మె చేస్తున్న నేపథ్యంలో మంగళవారం 15వ రోజుకు చేరడంతో అంగన్‌వాడీలు వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ప్లేట్లతో శబ్దం చేస్తూ ప్రభుత్వం దిగి రావాలని నినాదాలు చేశారు. ఈ నిరసనకు మద్దతుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్ల గొంతు చించుకొని రోడ్డెక్కినా జగన్ ప్రభుత్వానికి కొంచెంకూడా చలనం ఎందుకు రాలేదని ప్రశ్నించారు. అంగన్‌వాడీ వర్కర్లపై చిన్నచూపు తగదన్నారు. తమ డిమాండ్లు నెరవేరే వరకూ ఉద్యమాన్ని విరమించే ప్రసక్తే లేదన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆటో కార్మిక సంఘం అధ్యక్షులు మారుబోయిన రాజా, సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, సిఐటియు మండల అధ్యక్షులు ఎస్‌కె చాన్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఆశాల వినతి

ప్రజాశక్తి-కావలి రూరల్

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం తహశీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్స్ కనీస వేతనాలు చెల్లించాలని, పనిభారాన్ని తగ్గించాలని, ప్రభుత్వ సెలవులు, రిటైర్డ్‌మెంట్, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం, సంక్షేమ పథకాలు అమలుచేయాలనీ, ఆశా నియామకాల్లో రాజకీయ జోక్యం తొలగించాలని, ప్రభుత్వమే నియామకాలు జరపాలని, రిటైర్మెంట్ కాలాన్ని 62యేళ్లకు పెంచాలని, రిటైర్మెంట్ బెనెఫిట్స్ కల్పించిన తర్వాతే రిటైర్మెంట్ చేయాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేశారు. వసుంధర, గాయత్రి, కళ్యాణి, సుబ్బమ్మ, వెంకటలక్ష్మి, సుమతి, సుమ, నాగేంద్ర, రోజా, సుహాసిని, తిరుపతమ్మ, తదితరులున్నారు.

రూ.10వేలు అందజేత

ప్రజాశక్తి-అల్లూరు : అల్లూరు-1 సచివాలయం పరిధిలో పొట్లూరు సుబ్బయ్య అనారోగ్య సమస్యలతో మరణం చెందిన కారణంగా వారి భార్య నామినీగా పొట్లూరు విజయమ్మకు వైఎస్ఆర్ బీమా తక్షణ సాయంగా రూ.10వేలను సచివాలయ కన్వీనర్ బత్తుల సుధాకర్, పంచాయతీ సెక్రటరీ వరప్రసాద్ అందజేశారు. కార్యక్రమంలో విఆర్‌ఒ రాహంతుల్లా, డబ్ల్యుఇఎ మణికంఠ, వలంటీర్ రమాదేవి పాల్గొన్నారు.

సిపిఐ జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి రూరల్

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళ వారం సిపిఐ కార్యాలయంలో పార్టీ జెండాను ఎపి రైతుసంఘం నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎనలేని పాత్ర వహించిందని కార్మిక కర్షక రైతు వ్యవసాయ కార్మికుల కోసం అలుపెరగని పోరాటాలు సాగించిందన్నారు. ఒక్క శాతం ఉన్న పెట్టుబడిదారీవర్గం 99శాతంగా ఉన్న శ్రమజీవుల కష్టార్జితాన్ని లాభం పేరుతో దోచుకుంటున్నారని తెలిపారు. ప్రస్తుత సమాజంలో సోషలిజాన్ని నిర్మించుకోవడం అనివార్యమని కార్మిక వర్గం ప్రజా పోరాటలలో భాగస్వాములు కావలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనాలోచిత కారణంగా పెద్ద నోట్ల రద్దీ జిఎస్‌టి అమలు కరోనా నియంత్రణలో విఫలం, రాజధాని అమరావతికి శంకుస్థాపన చేసిన నరేంద్ర మోడీ మట్టి నీళ్లతో సరిపెట్టడం, మూడు రాజధానుల పేరిట ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాటకాలు ఆడడం కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్న పరిస్థితుల్లో దేశ, రాష్ట్ర ప్రజలు రాజధాని రైతులు నడి రోడ్డున పడ్డరని ఆవేదన వ్యక్తం చేశారు. 2024లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సాగనంపాలని అందులో భాగంగా సిపిఐ నిర్వహించే పోరాటాలలో అన్నివర్గాల ప్రజలు కలసి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కొప్పర్తి నాగరాజు, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు, మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ గౌరవఅధ్యక్షులు మల్లి అంకయ్య, అధ్యక్షులు నారయణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నెహ్రూ నగర్ శాఖ ఆధ్వర్యంలో నాయకులు దమ్ము దర్గాబాబు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిఐ 1925 డిసెంబర్ 26 కాన్పూర్లో ఆవిర్భవించిందని బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కార్మిక కర్షకుల కోరకు ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందన్నారు. దున్నేవానికి భూమి అనే నినాదంతో పేదల ప్రజలకు వేలాది ఎకరాలు పంపిణీ చేశారన్నారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ నిరంకుశ పాలన కొనసాగుతుందని బిజెపిని వైసిపిని 2024లో గద్దె దింపాలన్నారు. కార్యక్రమానికి రాజు, లక్ష్మణ్, చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.

చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

ప్రజాశక్తి-కావలి : సమాజంలో వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి వినియోగదారులకు రక్షణ కల్పించాలని లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి పేర్కొన్నారు. ముసునూరు ఎపి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో మంగళవారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సంధర్భంగా ఈ చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాలకొండా రెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రతి వినియోగదారుడు కొనుగోలు చేసినప్పుడు రశీదు తీసుకోవాలని తెలిపారు. నష్టపోయినప్పుడు రసీదు తీసుకొని వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేసి నష్టపరిహారం పొందాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సమ్మెబాట

మాట్లాడుతున్న పెంచలనర్సయ్య

ప్రజాశక్తి-కావలి రూరల్

తమ న్యాయమైన కోరికలను పరిష్కరించాలని మున్సిపల్ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం సమ్మెను చేపట్టారు. ఈ పిలుపు మేరకు కావలి సిఐటియు అనుబంధ పారిశుధ్య కార్మికులు మస్టర్లను నిలిపివేశారు. మున్సిపల్ కార్యాలయం వద్ద శిబిరాన్ని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కె.పెంచల నరసయ్య ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాలుగున్నర సంవత్సరాలుగా కార్మికుల సమస్యలను పట్టించుకోలేదని ఎన్నోసార్లు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయినప్పటికీ కాలయాపన చేశారే తప్ప సమస్యలు పరిష్కరించలేదన్నారు. అంతేకాకుండా ముఖ్యంగా మన ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాను అధికారంలోకి వస్తే మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని హామీనిచ్చారని, ఇంతవరకు ఇచ్చిన హామీని అమలు చేయలేదని పైపెచ్చు పనికి తగిన వేతనాలు ఇవ్వడం లేదన్నారు. కనీస వేతనాలు కూడా అమలు చేయకుండా డైలీ కార్మికుల పేరుతో నెలకు రూ.8వేలు, రూ.9వేలు ఇచ్చి శ్రమ దోపిడీ చేస్తుందన్నారు. అంగన్‌వాడీలతో రాష్ట్ర ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయిస్తుందని, ఇది దుర్మార్గమైన విషయమని ఈ జీతాలతో కుటుంబాలు ఎలా గడుస్తాయని పెరిగిన ధరలతో కొని తినలేని పరిస్థితుల్లో కార్మికులు ఉన్నారని, ప్రభుత్వానికి ఈ విషయం తెలియదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి పారిశుధ్య కార్మికులకు ఇచ్చిన హామీని ఇతర సమస్యలను వెంటనే అమలు చేసి పరిష్కరించాలని, పరిష్కరించేంత వరకు ఈ సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆ సంఘం గౌరవాధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య, యూనియన్ నాయకులు తురక సీనయ్య, బిడదల మహేష్, ఒంగోలు రమేషు, పరుశు జేమ్స్, మహిళా నాయకులు పల్లెపాటి అనిత, లేటి రాజ్యలక్ష్మి, గద్దె రాగమ్మ, పరుసు చిన్నమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఆత్మకూరు అర్బన్ : రాష్ట్రవ్యాప్తంగా పారిశుధ్య, ఇంజినీరింగ్ ఒప్పంద, పొరుగు సేవల

ఆత్మకూరులో..

సిబ్బంది నిరవధిక సమ్మెకు దిగారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి జగన్ అమలు చేయాలంటూ మంగళవారం నుంచి సమ్మెకు పిలుపునిచ్చారు. దాదాపు 50 వేల మంది సిబ్బంది రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల రోడ్లెక్కారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, జీతం రూ.26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జివి శివప్రసాద్, సిఐటియు మండల కార్యదర్శి కొండమూరి హజరత్తయ్య, అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, గౌరవ అధ్యక్షులు కొప్పోలు డేవిడ్ రాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, తెలుగు యువత ఉపాధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిధి చాంద్ర వెంకటసుబ్బయ్య నాయుడు, దాసరి బాలకృష్ణ, నందా మోహన్, తాటిపర్తి పెంచలయ్య, దండు ప్రవీణ్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగేంద్ర, రిజ్వాన్, రూబెన్, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ 'వైఎస్ఆర్ జలకళ'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గంలో అర్హత కలిగిన ప్రతీ రైతుకు వైఎస్ఆర్ జలకళ ద్వారా బోర్లు ఏర్పాటు చేసి వారికి సాగునీటిని అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. మంగళవారం నెల్లూరులోని మేకపాటి క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు నియోజకవర్గంలో వైఎస్సార్ జలకళ పథకానికి సంబంధించి ఎన్‌ఆర్‌ఇజిఎస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి నియోజకవర్గంలో వైఎస్ఆర్ జలకళకు సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి సన్న చిన్న కారు రైతులకు 2.5 ఎకరాల భూమి కలిగిన రైతులకు భోరు ఏర్పాటు చేసి వారికి సాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన ఈ పథకం

వివరాలను తెలుసుకుంటున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

అందరూ సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ వ్యాప్తంగా 2559మంది దరఖాస్తు చేసుకున్నారని, అధికారుల నివేదికల అనంతరం 914మందికి బోర్లు మంజూరు చేసి, ఇప్పటి వరకు 865మందికి బోర్లు వేసినట్లు, ఇందుకోసం రూ.8.691 కోట్లు మంజూరు చేసినట్లు ఎంఎల్ఎ వివరించారు. ఆత్మకూరు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో వైఎస్ఆర్ జలకళ బోర్ల ఏర్పాటును వేగవంతం చేయాలని సూచించారు. రైతులకు వైఎస్ఆర్ జలకళ ద్వారా బోర్లను ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.



మాట్లాడుతున్న సినీ నటులు అలీ

సామాజిక న్యాయ సారథి సిఎం జగన్

ప్రజాశక్తి-కొడవలూరు : దేశంలోనే సామాజిక న్యాయ సారథి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అని వైసిపి నేతలు పేర్కొన్నారు. కోవూరులో నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్రకు జనం జేజేలు పలికారు. కార్యక్రమంలో డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర, మంత్రి మేరుగ నాగార్జున, సినీ నటుడు ఆలీ, ఎంపిలు విజయసాయిరెడ్డి, ఆదాల ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్ఎలు అనిల్ కుమార్ యాదవ్, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, కిలివేటి సంజీవయ్య, ఎంఎల్‌సి పోతుల సునీత, డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, డిఎబి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి, ఎఎంసి చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ గంధం వెంకట శేషయ్య తదితరులున్నారు.

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న వైసిపి నాయకులు

పలుచోట్ల 'ఆడుదాం ఆంధ్రా' ప్రారంభం

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని కంపసముద్రంలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని వైసిపి యువనాయకులు దుగ్గిరెడ్డి కృష్ణప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలోని ఆణిముత్యాలను వెలికి తీసి వారిని ప్రపంచానికి పరిచయం చేయడమే కాక వ్యాయామం, క్రీడలు వల్ల అనారోగ్య సమస్యలు దూరమై పోతాయన్నారు. ఆరోగ్యం సరిగ్గా ఉండాలంటే ప్రజల జీవితాల్లో క్రీడలు అవసరమన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల బిపి నిలకడగా ఉంటుందని, డయాబెటీస్‌ను నిరోధించడంలో క్రీడలు చాలా ముఖ్యమని పేర్కొన్నారు. ఈ క్రీడలు సచివాలయ, స్థాయి నుండి మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయి వరకు జరుగుతాయన్నారు. క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్స్ పరిశీలించి వారికి అందజేశారు. ఆడుదాం ఆంధ్రా పండుగ వాతావరణంలా చరిత్రలో నిలబడుతుందన్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం మండల వ్యాప్తంగా ప్రారంభమైందని అందరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ గుండుబోయిన పెద్దవెంగయ్య, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, విఆర్ఒ రాజశేఖర్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, సోషల్ మీడియా మెంబర్ ఓంకారం శివ, వైసిపి నాయకులు కాంతా రెడ్డి, చింతగుంట రామకృష్ణారెడ్డి, దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి, సచివాలయ కన్వీనర్ కృష్ణారెడ్డి, పల్లవోలు ఎంపిటిసి బత్తల గీత, సేవాదల్ సెక్రటరీ నారాయణ స్వామి, సోషల్ మీడియా మెంబర్ సుధాకర్, యువజన విభాగం సెక్రటరీ ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : మండలంలోని పలు ఉన్నత పాఠశాల మైదానాలలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు క్రీడా పోటీలను ప్రారంభించారు. కొరిమెర్ల ఉన్నత పాఠశాల మైదానంలో స్పెషలాఫీసర్ మహేశ్వరుడు, తహశీల్దార్ నాగరాజు, వైసిపి నాయకులు రఘునాథరెడ్డి క్రీడా పోటీలు ప్రారంభించారు. ముందుగా ప్లెడ్జ్, జాతీయ గీతం ఆలపించారు. అనంతరం క్రీడాకారులకు పలు సూచనలు చేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. మండల పరిధిలోని తరుణవాయి జెడ్‌పి హైస్కూల్లో మాజీ జెడ్‌పిటిసి తుంగా ఇందూధర్ రెడ్డి క్రీడా పోటీలను ప్రారంభించారు. అన్నా రెడ్డిపాలెం జెడ్‌పి హైస్కూల్లో ఎంపిడిఒ గోపి క్రీడా పోటీలు ప్రారంభించారు.యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని సూచించారు. కార్యక్రమంలో వైసిపి ట్రేడ్ యూనియన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ రెడ్డి, మల్లికార్జున, ఎంఇఒలు జానకిరామ్, మల్లయ్య, హెడ్మాస్టర్లు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్రా క్రీడలను సర్పంచ్ కల్లూరి



వెంకటేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. మంగళవారం మండల పరిధిలోని శకునాలపల్లి సచివాలయ పరిధిలో మొదటి రోజు ప్రారంభమైన ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కూడా క్రీడలను ఆడాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి యువతకు 51 రోజులపాటు నిర్వహించే ఆడుదాం ఆంధ్రా పోటీలను నిర్వహిస్తున్నారన్నారు. ఈ క్రీడలను ప్రారంభించడంతో గ్రామాలలో ఓ పండుగ వాతావరణం ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టి ప్రతీ సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలతోపాటు క్రీడలు కూడా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉన్నాయన్నారు. ఈ మేరకు నిర్వహించిన క్రికెట్ పోటీలలో శకునాలపల్లి టీమ్‌పై బోడబండ టీమ్ గెలుపొందింది. కార్యక్రమంలో జెసిఎస్ మండల కన్వీనర్ కల్లూరి కృష్ణారెడ్డి, రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి, కార్యదర్శి కరీముల్లా, ఇంజనీరింగ్ అసిస్టెంట్ షరీఫ్, గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కావలి రూరల్ : మండల పరిధిలోని సర్వాయిపాలెం, ఆనేమడుగు, చెన్నాయపాలెం పంచాయతీలలో మంగళవారం మండల కోఆర్డినేటర్ పిడి చిరంజీవి ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్రా క్రీడ పోటీలను మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ కె రమేష్ నాయక్, తహశీల్దారు మాధవరెడ్డి, ఎంపిడిఒ ఎవి మోహన్ రావు, ప్రారంభించారు. కార్యక్రమంలో పీడీలు హర్ష, ప్రసాద్ రెడ్డి, చంద్రిక, రమాదేవి, నరసింహారావు, మురళి, సుధాకర్, జనార్ధన్, పంచాయతీ కార్యదర్శులు సుధాకర్, శ్రీనివాసులు, రమణ, సచివాలయ సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : స్థానిక జెడ్‌పి మైదానంలో తొలి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు "ఆడుదాం ఆంధ్రా క్రీడల ప్రారంభోత్సవ



కార్యక్రమానికి మంగళవారం ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, ఆర్‌డిఒ శీనానాయక్, క్రీడల ప్రత్యేకాధికారి డాక్టర్ రమేష్ నాయక్, కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్, తహశీల్దారు మాధవరెడ్డి ప్రారంభించారు. తదుపరి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం జాతీయజెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కనమర్ల పూడి వెంకట నారాయణ, కుందుర్తి కామయ్య, జగదీశ్ రెడ్డి, పరుసు మాల్యాద్రి, మండలి కృష్ణారావు, డాక్టర్ కే.మాధవరెడ్డి, వార్డు ఇన్‌ఛార్జులు, ముఖ్యనాయకులు, అధికారులు, కన్వీనర్ చిరంజీవి, స్కూల్ యాజమాన్యాలు, పిటిలు, డ్వాక్రా మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు పెద్దపీట వేస్తుందని ఎంపిడిఒ చేవూరు శ్రీదేవి, తహశీల్దార్ ఎన్.మల్లికార్జునరావు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అన్ని సచివాలయ పరిధిలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. తోట చెరువుపల్లి పంచాయతీ పరిధిలోని యర్రంరెడ్డి పల్లి గ్రామంలో ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నాదెండ్ల రంగయ్య, సచివాలయ కన్వీనర్ నాదెండ్ల రమేష్, సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ (చేజర్ల) : రాష్ట్రస్థాయిలో గ్రామీణ ప్రాంత క్రీడాకారులు ప్రోత్సహించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని చేజర ఎంపిపి తూమాటి విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చేజర్ల మండల కేంద్రంలోని చేజర్ల హైస్కూల్ ప్రాంగణంలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎస్‌కె కరిముల్లా, స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ, జెసిఎస్ కన్వీనర్ పూనూరు గంగాధర్ రెడ్డి, వైసిపి నాయకులు అంద్రా వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రామయ్య, ఉపాధ్యాయులు ప్రసాద్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, ఉపసర్పంచ్ ఉడత పుల్లయ్య, ఆనంద్ రెడ్డి, నరసింహారెడ్డి, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని ఆర్‌డిఒ కె.మధులత పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా



ఆడదాం ఆంధ్రా క్రీడా పోటీలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పట్టణంలోని గవర్నమెంట్ హైస్కూల్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో పాల్గొని క్రికెట్ ఆడారు. అనంతరం ఆర్‌డిఒ మాట్లాడుతూ గ్రామీణస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు క్రీడలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ అధ్యక్షతన కమిషనర్ బి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మహిమలూరులో ఆరు టీములు, కరటంపాడులో నాలుగు టీములు ఆత్మకూరులో ఆరు టీములు పాల్గొన్నాయి. కార్యక్రమంలో కౌన్సిలర్లు పొడమేకల పెంచలయ్య, ఎం రాజశేఖర్, కే రమాదేవి, వైసిపి నాయకులు చిన్నపరెడ్డి, సయ్యద్ జమీర్, ముజ్జు, పిడిలు తిరుపతయ్య,సిరిమామిళ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : విద్యార్థుల మానసిక వికాసానికి క్రీడలు చాలా అవసరం అని విశ్వనాథ రావుపేట సర్పంచ్ గండూరి మంజుల

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సర్పంచ్ మంజుల

పేర్కొన్నారు. బోగోలు జెడ్‌పి బాలుర బాలికల పాఠశాలలో మంగళవారం ఆంధ్రా కార్యక్రమాన్ని విశ్వనాథరావుపేట సర్పంచ్ గండూరు మంజుల ఆధ్వర్యంలో ప్రారంభించారు. సీనియర్ నాయకులు గండూరి శ్రీనివాసులు, ఉపసర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు, ఎఎస్ఐ సుధాకర్ రెడ్డి, మహిళా పోలీసులు, పుష్పలత, సెక్రెటరీ మహబూబ్ బాషా, ఉపాధ్యాయులు, సీనియర్ అసిస్టెంట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.